క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం దామరచర్ల మండలం దిలావర్‌పూర్‌లో నిర్వహించిన గంగమ్మ తల్లి జాతరలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, ఎంపీపీ నందిని రవితేజ, నాయకులు నాగునాయక్, గుండెబోయిన రవి, సైదులు, మల్లయ్య, పులి సైదులు, శ్రీను, బుర్రి కుమార్ పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

మిర్యాలగూడ: డాక్టర్స్ డే సందర్భంగా దామరచర్ల మండలంలోని కొండ్రపోల్ ప్రాథమిక పాఠశాలలో బంజారా మహిళా సొసైటీ డాక్టర్ ఆనంద్, పరిమళ సోమవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఇతర సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దైవభక్తి కలిగి ఉండాలి



గ్రామస్తులతో బుసిరెడ్డి పాండు రంగారెడ్డి

త్రిపురారం : సమాజంలో ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దుగ్గెపల్లి గ్రామంలో నిర్మిస్తున్న రామాలయాన్ని ఆయన సందర్శించారు. ఆలయ నిర్మాణానికి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యడవెల్లి దిలీప్ రెడ్డి, పెద్దిరెడ్డి నరోత్తం రెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేకల వెంకటయ్య, మేకల మల్లేష్, కుక్కలగిరి ఊటబాబు, దోరెపల్లి రాములు, అనుముల కోటేష్, గజ్జల శివానందా రెడ్డి, ఇస్తాం లింగస్వామి, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలోని 220కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు 220కేవీ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే అన్ని 33కేవీ ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు దామరచర్ల ఏఈ అబ్దుల్లా హబీబ్ సోమవారం తెలిపారు. మిర్యాలగూడ మున్సిపాలిటీతోపాటు, మిర్యాలగూడ మండలంలోని అన్ని గ్రామాలకు, దామరచర్లలోని నూనావత్ తండా, రాళ్లవాగుతండా, కొండ్రపోల్, కేశవాపురంతోపాటు పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

త్రిపురారం : మిర్యాలగూడలోని సబ్‌స్టేషన్‌లో 220 కేవీ మరమ్మతుల కారణంగా 33 కేవీ ఫీడర్లకు మంగళవారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు మండలంలోని త్రిపురారం, నీలాయిగూడెం, పెద్ద దేవుల పల్లి, మాటూర్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రవీందర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో కలిగే అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆర్థికంగా ఎదగాలి



మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : మహిళలు ఆర్థికంగా ఎదగాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఉచిత కుట్టు శిక్షణను ఆసక్తి గల మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరునగరు నాగలక్ష్మీభార్గవ్, అయిల వెంకన్న, లక్ష్మి, తెలుకుంట్ల శేఖర్, శోభారెడ్డి, హేమలత, వసంత తదితరులున్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

చందంపేట : చందంపేట మండల సర్వసభ్య సమావేశం మంగళవారం చందంపేట ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పార్వతి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్



మిర్యాలగూడ : ఎంపీడీఓ కార్యాలయంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

మిర్యాలగూడ : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజావాణిలో పంచాయతీరాజ్, రెవెన్యూ, వైద్యారోగ్య శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని ఆయా శాఖల అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిశర్మ, తహసీల్దార్ హరిబాబు, స్పెషల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తులను పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర అన్నారు. సోమవారం మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజావాణిలో పంచాయతీరాజ్, రెవెన్యూ, వైద్యారోగ్య శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని ఆయా శాఖల అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిశర్మ, తహసీల్దార్ హరిబాబు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 14 దరఖాస్తులను స్వీకరించినట్లు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, ఆర్‌ఓ కళ్యాణి, కళ్యాణి, టీఎంఓ పోతేపాక బక్కయ్య, ధనుంజయ, దయాకర్‌రెడ్డి, శ్వేతారెడ్డి, రాకేష్ తదితరులున్నారు.

పదిహేను రోజుల్లో పరిష్కరించాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి స్వయంగా దరఖాస్తులను తీసుకొని పరిశీలించారు. మండలంలో మొత్తం 90 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ బోనగిరి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

ధరణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాస్‌రావుతో కలిసి ధరణి సమస్యలపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు, రైతులు ఇచ్చే దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగమణి, సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య, ఆర్‌ఐ లక్ష్మీకాంత్, జూనియర్ అసిస్టెంట్ సలీం, ధరణి ఆపరేటర్ నాగరాజు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

అడవిదేవులపల్లి : కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం అడవిదేవులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్, మండల తహసీల్దారు సురేష్‌కుమార్, ఎంపీడీఓ కరుణాకర్‌రావు, ఎంపీఓ మోసిన్ బిన్ అహ్మద్, డాక్టర్ ఉపేందర్, విద్యుత్ ఏఈ శ్రీను నాయక్, ఆర్‌ఐ శ్యాంసుందర్‌లతో పాటు పలువురు అధికారులు తదితరులున్నారు.

'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ: ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ మండల ప్రత్యేక అధికారి ఇందిర కోరారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.సోమవారం మొత్తం 116అర్జీలు వచ్చినట్లు ఎంపీడీఓ సుదర్శన్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల మండల అధికారులు ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో:

దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణవాసుల నుంచి మొత్తం 11అర్జీలను స్వీకరించినట్లు మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది,ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

చింతపల్లి : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మండల ప్రత్యేక అధికారి సక్కుబాయి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.సమావేశంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ సుజాత, ఆర్‌ఐ యాదయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

60 దరఖాస్తుల స్వీకరణ

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 60 దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీఓ రాంరెడ్డి తెలిపారు. ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డిండిలో..

డిండి: ప్రజావాణి కార్యక్రమంలో 63 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ డానియల్ తెలిపారు. గత వారంలో చేసుకున్న ఫిర్యాదులపై అధికారులు విచారణ చేస్తున్నారని, త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీడీఓ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దు

వేములపల్లి: ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అడిషనల్ కలెక్టర్ పూర్ణచందర్‌రావు అన్నారు. సోమవారం మాడ్గులపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమలస్వామి, తహసీల్దార్ పద్మ, ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- స్థానిక సంస్థల కలెక్టర్ పూర్ణ చంద్ర

త్రిపురారం : పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణ చంద్ర ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా వాణి దరఖాస్తులు, రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాల్లో దోమల నివారణకు ఎన్ని ఫాగింగ్ మిషన్లు ఉన్నాయని ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శులు సరైన సమాధానం చెప్పలేకపోవడంతో గ్రామాల్లో పని చేస్తున్నారా లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి,



అధికారులతో మాట్లాడుతున్న స్థానిక సంస్థల కలెక్టర్ పూర్ణ చంద్ర

పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస రావు, ఇంచార్జి ఎంపీడీఓ విజయ కుమారి, తహసీల్దార్ గాజుల ప్రమీలా, ఆర్‌ఐ సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిలదీత

- అధికారుల తీరుపై కౌన్సిలర్ల ఆగ్రహం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ టౌన్ : ప్రజా సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని మున్సిపల్ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మున్సిపల్ అత్యవసర సమావేశం చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ మాట్లాడుతూ వార్డుల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఏమైనా సమస్యలు అధికారులకు తెలియజేస్తే పెడచెవిన పెడుతున్నారన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ భవనాలతో పాటు మినీ రవీంద్రభారతి ప్రారంభం కాకుండా ఉత్సవ విగ్రహంలా ఉన్నాయన్నారు. బీఆర్‌ఎస్ కౌన్సిలర్ తలకోలు సుజాత మాట్లాడుతూ వార్డుల్లో పారిశుద్ధ్య సిబ్బంది ఏ పనులు చేస్తున్నారో తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి, బంటు రమేష్ మాట్లాడుతూ ఆసుపత్రి నుంచి బైపాస్‌కు వెళ్లే ప్రధాన రోడ్డులో వర్షపు నీరు నిల్వ ఉండటంతో పాటు దోమలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ఈ విషయంపై చైర్మన్ మాట్లాడుతూ కౌన్సిలర్లు తీసుకవచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. బంగారుగడ్డ, హనుమాన్‌పేటలకు చెందిన వరద కాలువ పూడిక తీత పనులను పూర్తి చేయించేందుకు తీర్మానం చేశారు. మున్సిపల్ అత్యవసర సమావేశానికి కొంత మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు హాజరుకాలేదు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ డీఈ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, కౌన్సిలర్లు తిరునగరు నాగలక్ష్మి, మల్గం రమేష్, ఉదయ్‌భాస్కర్, కుర్ర చైతన్య, సాధినేని శ్రవంతి, అమృతం దుర్గ, సత్యవేణి, సాధికాబేగం, కమిలి, స్వర్ణలత, మాలోతు రాణి, బల్లెం దేవకమ్మ, బీజేపీ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవి తదితరులున్నారు.

వైద్యుల సేవలు ప్రశంసనీయం



డాక్టర్స్ డే సందర్భంగా మిర్యాలగూడలో ర్యాలీ నిర్వహిస్తున్న అపోలో ఆస్పత్రి సిబ్బంది

దేవరకొండ: సమాజంలో వైద్యుల సేవలు ప్రశంసనీయమని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీటీ అన్నారు.సోమవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమామహేష్,బత్తుల అమర్, వైఎస్ కరుణాకర్,భాస్కర్‌రెడ్డి, తాళ్ల సురేష్, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, వెంకటేష్, సతీష్, శ్రీను, తదితరులున్నారు.

ఘనంగా డాక్టర్స్ డే

త్రిపురారం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్స్ డే వేడుకను వైద్యసిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్‌కు సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడ అర్బన్: డాక్టర్స్ డే వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కేశా రవి డాక్టర్ బిసి రాయ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైద్యులు ఇంటూరి శ్రీనివాస్‌రెడ్డి, ముప్పారామారావు, జాడి రాజు, నాగు, ముస్తాక అహ్మద్, రఫీ, బాలాజి, తులసీరాంలను గనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనమైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి.మునీర్, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, సాయి, చరణ్, శ్రీను, నందిని, శైలజ, మేఘన, హుస్సేన్, సిద్దిక్, శ్వేత, భద్రయ్య తదితరులున్నారు. అపోలో రీచ్ ఆస్పత్రి సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

హాలియా: పేదలకు మెరుగైన వైద్యం అందించాలని న్యూకిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ మనాది రవీందర్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక న్యూకిడ్స్ పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం గదంత వైద్య నిపుణుడు డాక్టర్ జలపాటి రాఘవేంద్ర, డాక్టర్ కత్తి కోటిరెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలం

మిర్యాలగూడ: దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా నూతనంగా తీసుకొచ్చిన క్రిమినల్ చట్టాలను రద్దు చేసి రాజ్యాంగపరమైన పౌర హక్కులను హరిస్తున్న నల్లచట్టాలను ఉపసంహరించుకోవాలన్నారు. అగ్నివీర్ పథకాన్ని రద్దు చేసి ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో పాత విధానాన్ని అమలు చేయాలన్నారు. దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. విభజన చట్టంలో తెలంగాణకు



ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఎంసీపీఐయూ నాయకులు

కల్పించిన హామీలన్నింటినీ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశీ, చంద్రకళ, జ్యోతి, మచ్చ నాగయ్య, దోరేపల్లి సైదులు, అమరవరం మల్లయ్య, మోహన్, సుకన్య, ఎల్లమ్మ, మౌనిక పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్: హైదరాబాద్‌లోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కార్యాలయం ఎదుట ఈ నెల 3న నిర్వహించనున్న ఒక రోజు ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మొహమ్మద్ సయీద్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కార్మికులు శ్రీను, శాంతమ్మ, జుబేర్, శ్యామల, పద్మ, నాగరాజు, వెంకటమ్మ, కరుణ, దేవకి, ఝాన్సీ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా ఇలియాస్



ఇలియాస్

మిర్యాలగూడ టౌన్ : బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా 23వ వార్డుకు చెందిన మహమ్మద్ ఇలియాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్లతో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిల్‌లో చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బల్లెం దేవకమ్మ అయోధ్య, తలకోల సుజాత, మాలోతు రాణి, కుర్ర చైతన్య, సాధినేని శ్రవంతి శ్రీనివాస్‌రావు, రమావత్ కమిలి, తిరుమలగిరి స్వర్ణలతవజ్రం, బీఆర్‌ఎస్ నాయకులు భీమ్లానాయక్, తలకోల శ్రీధర్‌రెడ్డి, బోడ్డు నందకిశోర్, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, షోయబ్, లక్ష్మయ్య, రవీందర్‌నాయక్ తదితరులున్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

మిర్యాలగూడ: ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. దామరచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పలువురు సమస్యలను పరిష్కరించాలని వినతులు అందజేశారు. . ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధీరావత్ లింగానాయక్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న ఫీజులను పాఠశాల నోటీస్ బోర్డులో పెట్టాలని, అనుమతులు లేని పాఠశాలలను సీజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో వంశీధర్, రాము పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని...

దామరచర్ల మండల కేంద్రంలోని అద్దంకి నార్కట్‌పల్లి– అద్దంకి రహదారిపై సర్వీస్ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. సర్వీస్ రోడ్డు లేకపోవడంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, దయానంద్, బాలు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం



గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ రజనీకాంత్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నాగార్జునసాగర్: స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ రజనీకాంత్‌ను సోమవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈయన బదిలీపై హైదరాబాద్‌కు వెళ్తున్న సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలి

మిర్యాలగూడ: దామరచర్ల మండల కేంద్రంలో ఈనెల 7న నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్యమాదిగ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన హామీ మేరకు త్వరలో వర్గీకరణ చేయబోతున్నందున ఈనెల 7న నిర్వహించే ఆత్మగౌరవ కవాతులో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మచ్చ ఏడుకొండలు, సంద్ర నాగరాజు, ఆకారపు గోపాల్, కోట చంద్రబాబు, రమేష్, బంగారయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బోర్డుపై స్టాక్ వివరాలు నమోదు చేయాలి

పెద్దవూర: ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ దుకాణాల్లో విధిగా స్టాక్ వివరాలు, రేట్లను బోర్డుపై ప్రదర్శించాలని మండల వ్యవసాయ అధికారి సందీప్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీలించి మాట్లాడారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలని సూచించారు. విత్తనాలు, ఎరువుల అమ్మకాలపై రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని అన్నారు. యూరియా, కాంప్లెక్స్ ఎరువులను, విత్తనాలను ఎమ్మార్పీ కంటే ఎక్కువకు విక్రయించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, డీలర్‌షిప్‌ను రద్దు చేస్తామని అన్నారు. విత్తనాలు, ఎరువులు, రసాయన మందులు కొనుగోలు చేసిన రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని పేర్కొన్నారు. రైతులు సైతం సేంద్రీయ ఎరువులతో పంటలను సాగు చేయాలని అన్నారు. ఆయన వెంట దుకాణదారులు కర్నాటి మునిరెడ్డి, లక్ష్మారెడ్డి, లక్ష్మణ్, సైదులు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలి

వేములపల్లి : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ, సీడీపీ నిధులు రూ.10లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్సీ నర్సిరెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, ఎంపీటీసీలు చైతన్య, పల్లా వీరయ్య, పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి,



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

మాతంగి చంటి, పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్, మాలి కాంతారెడ్డి, నాయకులు రావు ఎల్లారెడ్డి, పుట్టల శ్రీను, గంజి శ్రీనివాస్, నాగవెల్లి తమధు, బొంగర్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

'రైతు భరోసా' అమలుపై అభిప్రాయ సేకరణ

హాలియా : రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలు చేయబోయే రైతు భరోసా పథకంపై సోమవారం పట్టణంలోని కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించినట్లు చైర్మన్ రిక్కల మధుసూధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళిచారి, ఆడిటర్ తావు, ఎంఏఓ సరిత, ఏఈఓ సత్యనారాయణ, సంఘం డైరెక్టర్లు రావుల భిక్షం, నర్సిరెడ్డి, ఆవుల నాసర్‌రెడ్డి, నాగయ్య, నల్లబోతు వెంకటయ్య, ధనలక్ష్మి, వెంకట్‌రెడ్డి, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి రావుల సత్యం, సిబ్బంది మట్టయ్య, జానకిరాములు, సీనయ్య, కోటిరెడ్డి, దయాకర్ తదితరులు ఉన్నారు.

వేములపల్లి: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్ పేర్కొన్నారు. సోమవారం వేములపల్లి, సల్కునూరు, పీఏసీఎస్ కేంద్రాల ఆధ్వర్యంలో రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, జిల్లా సహకార కార్యాలయ డిప్యూటీ రిజిస్ట్రార్ గోలి శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు మహమ్మద్ అలీ, రాంబాయి, ఏడీఏ నాగమణి, సీఈవోలు రవీందర్‌రావు, నరేష్, ఏఈవోలు సంతోష్, నితిన్, డైరెక్టర్లు రాములుగౌడ్ పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ ఉద్యోగులు మెరుగైన సేవలు అందించి ప్రయాణికుల మన్ననలు పొందాలని మిర్యాలగూడ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ అన్నారు. లక్ష్మే లక్ష్యంలో భాగంగా సోమవారం ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు డిపో ఆవరణలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ భారతీబాయి, ఎంఎఫ్ యాదగిరి ఉన్నారు.

నెల్లికల్లు లిఫ్టుతో కృష్ణపట్టి భూములు సస్యశ్యామలం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): నెల్లికల్లు లిఫ్టు ఏర్పాటుతో కృష్ణపట్టి భూములు సస్యశ్యామలం అవుతాయని ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్ అన్నారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఆయన లిఫ్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా భగవాన్ నాయక్ మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఆయన వెంట ఏఈలు వేణుగోపాల్ ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చింతపల్లి : ప్రభుత్వం భవన నిర్మాణకార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ భవన నిర్మాణకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని కుర్మేడులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెంటమళ్ల శేఖర్, కార్యదర్శిగా శ్రీను, కోశాధికారిగా గోరేటి యాదయ్య, ఉపాధ్యక్షులుగా కుర్మేటి శ్రీరాములు, కూన పరమేశ్, సహాయ కార్యదర్శిగా కోటి, బెల్లంకొండ శ్రీనివాస్, ఐతపాక సుభాష్‌తో పాటు 20 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

మిర్యాలగూడ అర్బన్: నీట్ పేపర్ లీకేజీపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ కోరారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, కమ్మంపాటి శంకర్, నాయకులు కుర్ర సైదానాయక్, వీరన్న, ప్రసన్న, సిపాయి, ఉన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ టౌన్ : ప్రజా సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కోరారు. సోమవారం పట్టణంలోని హనుమాన్‌పేట, అశోక్‌నగర్‌లో కౌన్సిలర్లు చిలుకూరి రమాదేవి, తలకొలు సుజాతలతో కలిసి వార్డుల్లో పర్యటించారు. ఆయన వెంట కౌన్సిలర్లు ఉదయ్‌భాస్కర్, సలీం, నాయకులు తలకొల శ్రీధర్‌రెడ్డి, చిలుకూరి శ్యాం, గోవిందరెడ్డి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

వేములపల్లి: మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు కుంచం రాము ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి సోమవారం మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.20వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, నాయకులు చిలుకూరి శ్యామ్, పెదమాం భరత్, పెదమాం వెంకన్న, నక్క రవిబాబు, మేడి నవీన్, వెంకటేశ్వర్లు, నరేష్, మహేష్ పాల్గొన్నారు.